# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు డిజిటల్ ధినపత్రిక

శుక్రవారం

24 JULY 2026

tmedia.net.in

క్రీడలు • సినిమా • వినోదం • అప్‌డేట్స్ | సంపుటి : 11 | సంచిక : 205 | www.tmedia.net.in


## జింబాబ్వేను వణికించిన ప్రిన్స్, మయాంక్..




తొలి టీ20లో భారత పేసర్ల ధాటికి జింబాబ్వే స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఇండి టీమేల్ బంగ్లాడేశ్‌ను ఓడించిన ఆతిథ్య జట్టుకు మయాంక్ యాదవ్ (2-18), ప్రిన్స్ యాదవ్ (2-19)లు చుక్కలు చూపించారు.

టాపార్డర్ కుప్పకూలిన చోట వెస్లీ మధీవెవెరే(39), మరుమణి (27 నాటౌట్), రియాన్ బుర్రి(26) ల పోరాటంతో ఆతిథ్య జట్టు గట్టెక్కింది.

**ఈ ముగ్గురి మెరుపులతో టీమిండియాకు 126 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది సికిందర్ రాజా బృందం.**

**జింబాబ్వే స్కోరు**

**125/9 (20 ఓవర్లు)**

| | |
|---|---|
| వెస్లీ మదీవెరే | 39 (33) |
| మరుమణి | 27* (22) |
| రియాన్ బుర్రి | 26 (18) |
| మయాంక్ యాదవ్ | 2/18 |
| ప్రిన్స్ యాదవ్ | 2/19 |

లక్ష్యం: **126** పరుగులు

## Ashes Series 2027 | యాషెస్ షెడ్యూల్ విడుదల..

టెస్టు క్రికెట్‌లోని గొప్ప పోరాటాల్లో ఒకటిగా పేరొందిన యాపెస్ సిరీస్ షెడ్యూల్ వచ్చేసింది. వచ్చే ఏడాది ఇంగ్లండ్ వేదికగా జరిగనున్న సిరీస్ తేదీలను గురువారం ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు తెల్పదించింది. ఈసారి ఏకకాలంలో ఆస్ట్రేలియా పురుషుల, మహిళల జట్లు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నాయి.



**పురుషుల యాపెస్**

| | |
|---|---|
| 1st Test : | జూన్ 18-22<br>ట్రెంట్ బ్రిడ్జ్ |
| 2nd Test : | జూన్ 26-30<br>లార్డ్స్ |
| 3rd Test : | జూలై 8-12<br>ఎడ్జ్‌బాస్టన్ |
| 4th Test : | జూలై 16-20<br>ఓల్డ్ ట్రావర్డ్ |
| 5th Test : | జూలై 29-ఆగస్ట్ 2<br>ది ఓవల్ |

**మహిళల యాపెస్ (ఒక్క టెస్ట్)**

జూన్ 24-27

హెడింగ్లీ మైదానం

## కామన్‌వెల్త్ క్రీడల్లో బాక్సర్ లవ్లీనాకు పతకం ఖాయం



గ్లాస్‌గెలివ్: కామన్‌వెల్త్ క్రీడల్లో భారత్‌కు అప్పుడు ఓ పతకం ఖాయం అయ్యింది. మహిళల 75 కేజీల విభాగంలో బాక్సర్ లవ్లీనా బోర్గోహెయిన్‌కు పతకం దక్కనున్నది.

బాక్సింగ్‌లో లవ్లీనా సెమీఫైనల్లోకి ఎంట్రీంచింది. క్వార్టర్ ఫైనల్‌లో అమెకు బై దక్కింది. దీంతో ఆమె నేరుగా సెమీస్‌కు వెళ్లింది. జూలై 31న జరిగనున్న సెమీస్‌లో తాప్లకితో ఆమె తలపడుతుంది.

ఒకవేళ సెమీస్‌ల్లో ఓడినా.. లవ్లీనాకు కెనీసం కాంస్య పతకం దక్కనుంది.
ఇండియాకు ఇది మొదటి పతకం ఖాయం కావడం విశేషం.

## 'మా సినిమా పెద్దలకు మాత్రమే'




కేజీఎఫ్ చిత్రాల హీరో రాక్ స్టార్ యష్ లేటెస్ట్ మూవీ 'టాక్సిక్' (ఎ పెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్). గీతూ మోహన్‌దాస్ భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ మూవీ ఆగస్టు 26న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమా నుంచి విడుదలైన వీడియోల్లో మితిమీరిన బోల్డ్ సీన్స్ ఉండటం చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే నిర్మాత కే.వెంకట నారాయణ మాట్లాడుతూ ఇది అన్ని సినిమాల్లాంటిది కాదని టాక్సిక్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

## ప్రభాస్ 'స్పిరిట్' షూటింగ్ 40% పూర్తి




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. అమెరికాలో జరిగిన తెలుగు టాలెంట్ అసోసియేషన్ కార్యక్రమంలో భాగంగా సందీప్ రెడ్డి వంగా, ఈ సినిమా షూటింగ్ ఇప్పటికి 40 శాతం పూర్తయిందని వెల్లడించారు.

ఈ చిత్రాన్ని 2027లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది.

## భారత షెట్లర్ల జోరు







చైనాలోని చాంగ్‌జౌలో జరుగుతున్న చైనా ఓపెన్ సూపర్-1000 టోర్నీలో భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, లక్ష్యసేన్, అయుష్ శెట్టి తొలి రౌండ్‌లో విజయాలు సాధించి ప్రీ-క్వార్టర్ ఫైనల్ (రెండో రౌండ్)కు అర్హత సాధించారు.
అయితే తాజా అప్‌డేట్ ప్రకారం, రెండో రౌండ్‌లో ప్రపంచ నం. 4 చెన్ యూఫెయితో జరిగిన హోరాహోరీ పోరులో పీవీ సింధు ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు.
లక్ష్యసేన్, అయుష్ శెట్టి తమ తదుపరి మ్యాచ్‌లను ఆడనున్నారు.